

3 లో..

తెలుగు రాష్ట్రాల్లో టెలికాం సేవల పునరుద్ధరణ

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక



3 లో..

ట్రాక్ మరమ్మతులు పూర్తి - పలు రైళ్ల సర్వీసులు పునరుద్ధరణ

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, శుక్రవారం 06-09-2024 సంపుటి : 15 సంచిక : 77, పేజీలు 12 వెల : 4/-

# 200 ఎకరాలలో ఏఐ సిటీ

- గ్లోబల్ సమ్మిట్‌లో రేవంత్ వెల్లడి
- ఇది తమ డ్రీమ్ ప్రాజెక్ట్ అంటూ వెల్లడి
- ఐటి రంగాన్ని పరిచయం చేసేందుకు ఈ సదస్సు
- కొత్త ఆవిష్కరణలకు సంపూర్ణ ప్రొత్సాహం
- హైదరాబాద్ ఫోర్త్ సిటీలో అందరికి అవకాశాలు
- దేశానికే మార్గదర్శకంగా ఫోర్త్ సిటీ నిర్మాణం

వార్త 2లో



ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు జరిగే గ్లోబల్ సమ్మిట్ ను రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తో కలిసి ప్రారంభించారు. కాగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అం దుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన రెండు వేల మందికి పైగా కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రారంభ సందర్భంగా రోడ్ మ్యాప్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు.



# మీ స్ఫూర్తితోనే ఈ సాయం

చంద్రబాబుతో పవన్ కల్యాణ్

ఆరుకోట్లు విరాళం ఇచ్చిన పవన్‌కు సిఎం అభినందనలు

మీ పాలన దక్షత, విధి నిర్వహణే మాకు స్పూర్తి అన్న జనసేనాని

టెక్నాలజీ వాడటంలో మీ తర్వాతే నంటూ చంద్రబాబుకి కితాబు

మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్ అంటూ ట్వీట్



వార్త 2లో

## సింగూర్‌కు వరద శుభ సూచకం..

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సింగూరు నీటిని విడుదల చేసిన మంత్రి

జోగిపేట, నీలగిరి వార్త ప్రతినిధి

సింగూర్ ప్రాజెక్టులోకి వరద నీరు రావడం శుభ సూచకమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సింగూర్ లోకి భారీగా వరదనీరు వచ్చి చేరి ప్రాజెక్టు నీటి సామర్థ్యానికి చేరుకోవడంతో గురువారం మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ప్రాజెక్ట్ వద్ద 4, 6 నెంబర్లకు సంబంధించిన గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు. దీనికి ముందు మంత్రి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద పరిస్థితి, తదితర వివరాలను అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి అన్నారు. రెండు గేట్లు 1.50 మీటర్ల పైకెత్తి 16,284 క్యూసెక్కుల నీటిని వదిలారు. జెన్ కో ద్వారా 2,822 క్యూసెక్కులు, మొత్తం19,106 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మంత్రి వెంట ప్రాజెక్టు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి..

మంత్రి ఉత్తమ్ ఆదేశాలు

భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పున రుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మ తులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు.



వార్త 2లో



## రాష్ట్రంలో శాంతి లేదు.. భద్రత లేదు

- రేవంత్‌పై కెటిఆర్ ధ్వజం
- హోం మంత్రి లేకనే దారుణాలు
- రోజు రోజుకూ దుర్మార్గులు రెచ్చిపోతున్నారు
- జైనూర్ లాంటి ఘటనలు బాధాకరం
- బాధిత మహిళకు న్యాయం జరగాలి
- పరిహారం ఇచ్చి తప్పించుకోవాలని చూడడం దారుణం
- ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని అన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు.

వార్త 2లో



పేదల ఇళ్లు కూలగొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా..

- ఎంపీ ఈటల రాజేందర్

వార్త 2లో

## ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..?

కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోంది. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదు. ఎలాగైనా దిలీప్ గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే.



# మీ స్ఫూర్తితోనే ఈ సాయం

**చంద్రబాబుతో పవన్ కల్యాణ్**

**ఆరుకోట్లు విరాళం ఇచ్చిన పవన్‌కు సీఎం అభినందనలు**

**మీ పాలన దక్షణ, విధి నిర్వహణే మాకు స్ఫూర్తి అన్నజనసేనాని**

**టెక్నాలజీ వాడటంలో మీ తర్వాతే నంటూ చంద్రబాబుకి కితాబు**

**మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్ అంటూ ట్వీట్**

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఎపి వరద బాధితులకు ఆరు కోట్ల రూపాయిలు విరాళం ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాతృత్వాన్ని సీఎం చంద్రబాబు ప్రశం సించారు.. ఇంత భారీ మొత్తంలో విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. దీనిపై పవన్ స్పందించారు. మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు అంటూ చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ అనేవి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం వచ్చి పడింది. వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు (చంద్రబాబు) కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయం. ఇటువంటి కష్ట సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటు వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ యుద్ధప్రాతిదికన పాల్గొంటున్నాయి. త్వరలోనే మనం ఈ సంక్షోభం నుంచి బయటపడతామని ఆశిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన తాలూకు ఫొటోలను కూడా పవన్ పంచుకున్నారు.

**మీ నుంచి మేం చాలా నేర్చుకోవాలి సర్**

%వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సహాయ చర్యలు ముమ్మరం చేశాయి. ముఖ్యంగా ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించడం, నేరుగా వరద బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. బాధితులు పస్తులు ఉండకుండా డ్రోన్లను ఉపయోగించి ఆహారాన్ని అందించారు. ఇలా డ్రోన్ సహాయంతో వరద బాధితులకు ఆహారాన్ని అందించిన ఫొటోలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై జనసేనాని ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే చంద్రబాబును తప్పకుండా అభినందించాలని ట్వీట్ చేశారు."డ్రోన్ల ద్వారా వరద బాధితుల బాధలను ఎలా తగ్గించవచ్చో ఈ ఫొటోలను చూస్తుంటే మనకు అర్థమవుతోంది. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే ముఖ్యమంత్రి చంద్రబాబును మనం తప్పకుండా అభినందించాలి. మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్. ఏపీలో మీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అందరికీ స్ఫూర్తినిస్తుంది" అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# రాష్ట్రంలో శాంతి లేదు.. భద్రత లేదు

**రేవంత్‌పై కెటిఆర్ ధ్వజం**

**హెూం మంత్రి లేకనే దారుణాలు**

**రోజు రోజుకూ దుర్మార్గులు రెచ్చిపోతున్నారు**

**జైనూర్ లాంటి ఘటనలు బాధాకరం**

**బాధిత మహిళకు న్యాయం జరగాలి**

**పరిహారం ఇచ్చి తప్పించుకోవాలని చూడదం దారుణం**

**ట్విట్టర్ వేదికగా ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్**

హైదరాబాద్:నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హెూం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని అన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు.

**ఆదివాసీ మహిళపై లైంగికదాడి..**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహిళపై జరిగిన లైంగికదాడి ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని కేటీఆర్ మండిపడ్డారు.

**బాధిత మహిళకు న్యాయం జరగాలి..**

జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించాలని కేటీఆర్ అన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని, అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలన్నారు. పూర్తి స్థాయి హెూం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# మరమ్మతులు, పునరుద్ధరణకు టెండర్లను పిలవండి..

**మంత్రి ఉత్తమ్ ఆదేశాలు**

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంభవించిన వర్షపు ఉధృతికి జరిగిన నష్టంపై గురువారం నాడు నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జలసౌధలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు, కాలువల పున రుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మ తులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెం టనే పాలనాపరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు కొన్ని వాస్తవాలు వెలుగు చుశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపిం చలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్నారు. మరోచోట షట్లర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు సీఈలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు.

# 200 ఎకరాలలో ఏఐ సిటీ

**గ్లోబల్ సమ్మిట్‌లో రేవంత్ వెల్లడి**

**ఇది తమ డ్రీమ్ ప్రాజెక్ట్ అంటూ వెల్లడి**

**ఐటి రంగాన్ని పరిచయం చేసేందుకు ఈ సదస్సు**

**కొత్త ఆవిష్కరణలకు సంపూర్ణ ప్రొత్సాహం**

**హైదరాబాద్ ఫోర్త్ సిటీలో అందరికి అవకాశాలు**

**దేశానికే మార్గదర్శకంగా ఫోర్త్ సిటీ నిర్మాణం**

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి



అందరికీ అవకాశాలు..

ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండు రోజుల పాటు జరిగే గ్లోబల్ సమ్మిట్ ను రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తో కలిసి ప్రారంభించారు. కాగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అం దుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన రెండు వేల మందికి పైగా కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ప్రారంభ సందర్భంగా రోడ్ మ్యాప్‌ను ముఖ్యమంత్రి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మించను న్న నాలుగో నగరంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మక ంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడుకి వచ్చామన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందన్నారు.

ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇతర పరిజ్ఞానం కి చెందిన వారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారిందన్నారు. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ %-% ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టం అన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతిక రంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొం టుందని తెలిపారు. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం అన్నారు రేవంత్. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరీ సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదన్నారు.

**మా చిత్తశుద్ధిని శంకిచవద్దు..**

ఇందుకు సంబంధించిన సవాళ్ళను స్వీకరించడమే కాదు భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై తమ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ రంగంలో మన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నా మన్నారు. తెలంగాణ మిషన్, లేదా భాగస్వామ్యంతో తెలంగాణలో ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడంలో తమకు సహకరిస్తాయన్నారు ముఖ్యమంత్రి. ఇండస్ట్రీ నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. హైదరాబాద్ ను హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం అన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం అన్నారు. మనమందరం కలిసి ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్‌హబ్ గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# పేదల ఇళ్లు కూలగొడుతుంటే చూస్తూ ఊరుకోవాలా..

**- ఎంపీ ఈటల రాజేందర్**

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

పేదల ఇళ్లు కూలగొడుతుంటే ఎంపీగా చూస్తూ ఊరుకోవాలా అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును బీజేపీ నాయ కులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదరాయుడు చెరువు 17 ఎకరాలని 1968లో నిర్ణయించి పక్కన ఉన్న భూములను లేఅవుట్ చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతిచ్చి ందని ఇప్పుడు ఆ చెరువు 42 ఎకరాలు అని నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు. ఇళ్లకే కాదు దేవాలయాలకు, శ్మశానవాటికలకు, కమ్యూనిటీహాళ్లకు కూడా నోటీసులు అంటించారన్నారు. ఆనాటి అధికారులు అనుమతులు ఇస్తేనే ఇళ్లు కట్టుకున్నామని ఇక్కడి ప్రజలు చెప్తున్నారని ఆయన తెలిపారు. పీఅండ్‌టీ కాలనీలో గజం మూడు రూపాయల చొప్పున ప్రజలు కొనుక్కున్నారని అప్పటి భూములకు ఇప్పుడు నోటీసులు ఇస్తామంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. 'మీరు నిచ్చింతగా ఉండండి మీ వెంట నేను ఉంటాను'అని సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల వాసులకు ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. ఈటల వెంట బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సిల్వేరి అనీల్‌కుమార్, ఆకుల అఖిల్, ప్రవీణ్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, అమిత్ సుమిత్, శ్రీనివాసలతో పాటు గ్రీన్‌పార్క్‌కాలనీ ప్రతినిధులు బాల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

# నిండుకుండలా నిజాంసాగర్ జలాశయం

**మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటి విడుదల**

కామారెడ్డి, నీలగిరి వార్త ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో భారీగా వరద అక్కడికి చేరుతోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి 15వేల క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి విడుదల చేస్తున్నారు. ఈ మేరకు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,405 అడుగులు. ప్రస్తుతం 1,404 అడుగులకు చేరుకుంది. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు భారీ వరద కొనసాగుతున్నది. ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు ఎస్సారెస్పీకి భారీగా వరద వస్తోంది. ప్రస్తుతం 2 లక్షల 25 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండడంతో 3లక్ష 24వేల క్యూసెక్కుల ఔట్ ఎ÷-లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1,091 అడుగులు కాగా 1,089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73.458 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ అవసరం వచ్చినా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. నవీపేట మండలంలోని మిట్టాపూర్ శివారులోని వందలాది ఎకరాల పంట నీట మునిగింది. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తడంతో వరి పైర్లు పూర్తిగా మునిగి పోయాయి. మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరికి వరద పోటెత్తింది. మండలంలోని యంచ, నందిగామ, మిట్టాపూర్, కోస్లీ,బినోలా తదితర గ్రామాలకు చెందిన పంట పొలాలను శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ముంచెత్తింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# మా ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి

**మీడియా సమావేశంలో పాడి గగ్గోలు**

కరీంనగర్, నీలగిరి వార్త ప్రతినిధి

తన ఫోన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని భారాస హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మా వ్యక్తిగత సమాచారం ఎలా తెలుస్తోంది. కరీంనగర్ సీపీ ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారు. మానకొండూరు సీఐకి కాన్ఫరెన్స్ పెట్టడం లేదని మంత్రి, ఎమ్మెల్యేకు ఎలా తెలుసు? ప్రజలకు రక్షణ కల్పించే పోలీసుల ఫోన్లను ట్యాప్ చేయడం సిగ్గుచేటు. రుణమాఫీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం 40 శాతం మందికే రుణాలు మాఫీ అయ్యాయి. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఏ చెక్కులైనా పంపిణీ చేసేందుకు ఎమ్మెల్యేకు హక్కు ఉంటుంది. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీవి కావు.. అవి ప్రజల సొమ్ము. ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థి చెక్కులు పంచుతున్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

**మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్ట్**

**అజ్ఞాతంలో జోగిరమేశ్ తదితరులు**

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

టీడీపీ కేంద్ర కార్యాలయంతో పాటు చంద్రబాబు నివాసంపై దాడి కేసులో నిందితులు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురాం, జోగి రమేష్ కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను పోలీసులు పంపించడం జరిగింది. వైసీపీ రాష్ట్ర యువత అధ్యక్షులు పానుగంటి చైతన్య కోసం వేట సాగిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే చైతన్య పరారయ్యాడు. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగాం సురేష్, విజయవాడ నగర వైసీపీ నేత అవుతు శ్రీనివాస రెడ్డిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మిగిలిన నిందితుల్లో ఆందోళన ప్రారంభమైంది. మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో పెట్టి మరీ పోలీసులు విచారిస్తున్నారు. జోగి రమేష్, దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, రఘురామ్‌లు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి మరీ పరారయ్యారు. ఇందులో కొందరి ఆచూకీని పోలీసులు కనిపెట్టినట్టుగా సమాచారం. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ కు కూడా నిన్న ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు తిరస్కరించింది. జోగి కూడా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యారు. జోగి కోసం కూడా ప్రత్యేక బృందాలు అన్వేషణ సాగిస్తున్నాయి. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, నందిగాం సురేష్, తలశిల రఘురామ్ సహా మరో 14 మంది నిందితులుగా ఉన్నారు. వీరంతా తమను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం.. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని ఏపీ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో మంగళగిరి రూరల్ పోలీసులు ఆయనను అరెస్ట్ చేయడం జరిగింది. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నందిగం సురేష్‌పై కేసు నమోదు చేయడం జరిగింది. అయితే ఇప్పటి వరకూ ఆయన పరారీలో ఉన్నారు. సురేష్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిన తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. హైదరాబాద్ నుంచి పారిపోయేందుకు సురేష్ ప్రయత్నం చేస్తున్నారు. సమాచారం అందుకుని హైదరాబాద్‌కు వెళ్లి పోలీస్ ప్రత్యేక బృందాలు అరెస్ట్ చేశాయి. సురేష్‌ను గుంటూరు జిల్లాకు పోలీసులు తరలిస్తున్నారు. ముందుగా ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఆ తర్వాత కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టనున్నారు.

# ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దుల్లో మరో ఎన్‌కౌంటర్

**ఆరుగురు మావోలను మతమార్చిన పోలీసులు**

భద్రాద్రి కొత్తగూడెం, నీలగిరి వార్త ప్రతినిధి

ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని ప్రాంతాలు తుపాకీ మోతలతో దద్దరిల్లిపోతోంది. దంతెవాడ ఎన్కౌంటర్ మరువకముందే ములుగు జిల్లా సరిహద్దుల్లో మరో ఎన్కౌంటర్ జరిగింది. ములుగు, కొత్తగూడెం జిల్లాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ములుగు జిల్లా సరిహద్దు దామెర తొడుగు అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా... మరి కొందరు గాయపడినట్టు తెలుస్తోంది. ఎదురుకాల్పుల ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం సమీపంలోని అటవీ ప్రాంతంలో పోలీసులు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. మృతుల్లో మణుగూరు ఏరియా కమిటీ కార్యదర్శి లచ్చన్న సహా ఆయన దళానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు గుర్తించారు. ఈ కాల్పుల్లో గ్రేహౌండ్ కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలయ్యాయి. రఘునాథపాలెం ప్రాంతంలో గత కొంతకాలంగా ఈ దళం కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఈ దళానికి లచ్చన్న నాయకత్వం వహిస్తున్నారు. మృతుల్లో లచ్చన్నతో పాటు తులసి, శుక్రాం, రాము, దుర్గేష్, కోసి ఉన్నట్లు గుర్తించారు. మావోయిస్టులకు గడ్డుకాలం ఉన్నట్టు ఉంది. వరుస ఎన్‌కౌంటర్లు వారికి కంటిమీద కనుకులేకుండా చేస్తున్నాయి. బుధవారం ఛత్తీస్‌గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది వరకు మృతి చెందారు. ఇప్పుడు తెలంగాణలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు హతమయ్యారు.

# గౌలిదొడ్డి గురుకుల పాఠశాల విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

గౌలిదొడ్డి గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ లో పనిచేసిన 18 మంది అధ్యాపకులను సొసైటీ తొలగించింది. బోధన సక్రమంగా జరగకపోవడంతో ఐఐటి, నీట్ పాత ఫ్యాకల్టీ కావాలని కళాశాల గేటుముందు విద్యార్థులు ధర్నా చేస్తున్నారు. ఉన్నపళంగా అధ్యాపకులు తొలగించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి, ఇంటర్ లో గౌలిదొడ్డి గురుకుల పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# వరదలను నివారించలేమా?



కృష్ణానది విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. అందుతున్న లెక్కల ప్రకారం కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజీ వద్ద 11 లక్షల 43 వేల క్యూసెక్కుల నీరు వచ్చింది. 1903, 2009లో వచ్చిన వరద నీటి కంటే ఇది ఎక్కువ. కరకట్ట, ప్రకాశం బ్యారేజి భద్రతల గురించి ప్రభుత్వం, ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గేట్ల భద్రత గురించి నిపుణులతో నీటి పారుదల అధికారులు సమీక్షిస్తున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, పార్టీలు, వ్యక్తులు, మానవతా వాదులు వరద ప్రాంత ప్రజలకు సహాయ చర్యలు చేపడుతున్నారు. ఇంకా కృష్ణా, తుంగభద్ర, గోదావరి నదులు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే సముద్రంలోకి వందల టిఎంసీల నీరు చేరింది. ఇటీవలే కేరళలో వరదలతో కొండ చెరియలు విరిగిపడి వందల మంది చనిపోయారు. దేశంలో గత పది సంవత్సరాల్లో పది పెద్ద వరదలు వచ్చి వేల మంది ప్రజలు, లక్షల కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అద్భుతమైన పురోగతి సాధించిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వరదలను ఎదుర్కోలేమా? వీటిని అరికట్టి మానవాభివృద్ధికి మళ్ళించలేమా?మానవ నాగరికతకు నదులే తల్లులు. ప్రపంచంలో ఎక్కడైనా మానవ నాగరికత అభివృద్ధి చెందిందంటే అది నదీ పరివాహక ప్రాంతాల్లోనేనని చరిత్ర చెబుతుంది. మన దేశంలో సింధూ నాగరికత అందులో భాగమే. 'అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారే ఏరు' వున్న చోటనే జీవించమని మన శతకకారులు ప్రజలకు బోధించారు. నదుల పక్కన వున్నప్పుడు వరదల ప్రమాదాలు సహజం. వాటి నుండి రక్షించుకోవడానికి అనాది నుండి మనుషులు అనేక ప్రయత్నాలు చేసి, ఆనకట్టలు, చిన్న ప్రాజెక్టులు, చెరువులు నిర్మించడంతో పాటు ఆ నీటిని పంట పొలాల వైపు మళ్ళించుకున్నారు. మనవాభివృద్ధిలో, రాజుల విజయ గాథల్లో ఈ నీటి కట్టడాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. కరువుల నివారణకు బ్రిటీష్ వారు భారీ ప్రాజెక్టులు కట్టాల్సి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం మరిన్ని ప్రాజెక్టులు నిర్మించుకున్నాం. అయినా దేశంలోని మొత్తం వ్యవసాయ భూమిలో 37 శాతం భూమికి మాత్రమే నికరమైన నీటి పారుదల అవకాశాలు వున్నాయి. 77 ఏళ్ళ స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశంలోని 63 శాతం వ్యవసాయ భూమి వర్షం మీద, అరకొర నీటి పారుదల మీద ఆధారపడాల్సి వస్తున్నది. దేశంలో ప్రస్తుతం మొత్తం నీటి వనరులు 1929 బిలియన్ క్యూబిక్ మీటర్లు (బి.సి.ఎం). ఇందులో 1100 క్యూబిక్ మీటర్లు మాత్రమే మనం వినియోగించుకుంటున్నాం. ఇందులో 433 బి.సి.ఎం లు భూగర్భ జలాలు కాగా, 690 బి.సి.ఎం లు ఉపరితల ప్రవాహాలు. ప్రస్తుత నీటి వాడకం ఇలాగే కొనసాగితే 2030 తర్వాత తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవలసి వస్తుందని నీటి రంగ నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వరదల ద్వారా అందుబాటులోకి వస్తున్న నీటి వాడకానికి ఎంతో ప్రాధాన్యత వుంది. సెంట్రల్ వాటర్ కమిషన్ నివేదిక ప్రకారం 2022 నాటికి దేశంలో 5,334 పెద్ద డ్యామ్‌లు ఉన్నాయి. వీటిలో 80 శాతం డ్యామ్‌లు 25 ఏళ్ళ నాటివి కాగా 227 డ్యామ్‌లు వందేళ్ల క్రితానివి. వీటిలో 41 డ్యామ్‌లు వరదల తాకిడిని తట్టుకునే స్థితిని కోల్పోయాయి. 1980 నుండి 2017 మధ్య దేశంలో వచ్చిన 253 వరదల వల్ల 1,26,286 మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు, 1.93 కోట్ల మంది ఆస్తులు నష్టపోయారు. 1953 నుండి 2022 వరకు ప్రతి సంవత్సరం సగటున 1712 మంది మరణించినట్లు, ప్రతి సంవత్సరం రూ.3,612 కోట్ల ఆస్తి నష్టం జరుగుతున్నట్లు జాతీయ విపత్తుల శాఖ లెక్కలు చెబుతున్నాయి. వరదల వల్ల ప్రపంచంలో మరణిస్తున్న వారిలో ఐదవ వంతు మన దేశంలోనే వున్నారు. ఇందుకు ఒక కారణం మన దేశానికి ఎనిమిది వేల కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం వుంది. దేశం మొత్తం భూ విస్తీర్ణంలో 12 శాతం భూమి అంటే 45.64 మిలియన్ హెక్టార్ల భూమి వరదల తాకిడికి గురవుతుందని అంచనా. వరదలను సకాలంలో నివారించగలిగితే ఇందులో దాదాపు 80 శాతం భూమిని వరదల నుండి కాపాడుకోవచ్చు అని వరదలపై 1980లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ ప్రభుత్వానికి నివేదించింది. గత ఇరవై సంవత్సరాల్లో 2004లో సునామీ, 2005లో మహారాష్ట్ర, 2008లో బీహార్, 2013లో ఉత్తరాఖండ్, 2014లో కాశ్మీర్, 2015లో చెన్నై, 2018, 2019, 2024లో కేరళ, 2019లో పాట్నా వరదలు ప్రజాజీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఈ వరదలకు గురైన లక్షల కుటుంబాలు తమ జీవిత కాలంలో కోలుకోలేని విధంగా నష్టపోయారు.మన రాష్ట్రం భారత దేశానికి ఆగేయ ప్రాంతంలో ఉంది. పశ్చిమ, తూర్పు కనుమల పర్వత శ్రేణుల నుండి వచ్చే అనేక నదుల ద్వారా మన రాష్ట్రానికి నీరు చేరుతుంది. కృష్ణా, గోదావరి ప్రధాన నదులతో పాటు, తుంగభద్ర, పెన్నా, వంశధార, నాగావళి నదులు మన రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన సహజ నీటి వనరులు. దేశంలో గంగా, గోదావరి, బ్రహ్మపుత్ర తర్వాత కృష్ణా నది పరివాహక ప్రాంతం అతి పెద్దది. మన రాష్ట్రంతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ మీదుగా 1288 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. మన రాష్ట్ర సాగు నీటి వనరులలో ఈ నది ముఖ్య భూమిక పోషిస్తుంది. మన రాష్ట్రానికి చేరుతున్న కృష్ణా నీటిని పూర్తిగా వినియోగించుకోలేక పోతున్నాం.

# బంధన్ ఎంఎఫ్ నుంచి నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్

**ముంబయి :**

బంధన్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బంధన్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 ఇండెక్స్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ కొత్త ఫండ్‌ను సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచామని.. సెప్టెంబర్ 13తో ముగియనుందని తెలిపింది. తిరిగి నిరంతర క్రయవిక్రయాల కోసం సెప్టెంబర్ 20 నుంచి అందుబాటులో ఉంటుందని వెల్లడించింది. ఇందులోని కొంత మొత్తాన్ని సెక్యూరిటీస్‌ల్లోనూ పెట్టుబడిగా పెట్టనున్నట్లు పేర్కొంది.

# తెలుగు రాష్ట్రాల్లో టెలికాం సేవల పునరుద్ధరణ

**విజయవాడ :**

ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలకు తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ముంపు ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలు ఫోన్లు అందక నెట్ వర్క్ ప్రాబ్లంతో తీవ్ర అవస్థలు పడ్డారు. తమవారి క్షేమ సమాచారాల కోసం ఫోన్లు చేస్తున్నప్పటికీ సిగ్నల్స్ అందకపోవడంతో ప్రజలు ఆందోళన చెందారు. భారీ వరదలతో టెలికాం సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. గడిచిన 24 గంటల నుంచి వర్షాలు కాస్త నెమ్మదించడంతో టెలికాం కంపెనీలు తమ సేవలను పునరుద్ధరించే పనులు చేపట్టింది. అందులో భాగంగా ప్రముఖ టెలికాం సేవల సంస్థ జియో తెలుగు రాష్ట్రాల్లో వేగంగా సేవలను పునరుద్ధరించింది. వరదల వల్ల దెబ్బతిన్న టెలికాం నెట్‌వర్క్‌ను మెరుగ్గా నిర్వహించేలా క్షేత్ర స్థాయిలో సిబ్బందిని రంగంలోకి దించింది. వరద ఉధఅతి పూర్తిగా తగ్గకముందే తిరిగి జియో తన సేవలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంది. ఇతర నెట్ వర్క్ కంపెనీలు కూడా తమ సిబ్బందిని రంగంలోకి దించి టెలికాం సేవలను పునరుద్ధరణ పనుల్లో నిమగమయ్యాయి.



# సెబీ చీఫ్‌కు అహంకారం..!

**సమావేశాల్లో అవమానిస్తారు**

**పని సంస్కృతి లేదు**

**మాధబి పురీపై అధికారుల ఆగ్రహం**

**ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ**

**న్యూఢిల్లీ :**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ పనితీరుపై ఆ రెగ్యులేటరీ ఉద్యోగులు, అధికారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. తమ పట్ల ఆమె అహంకారంగా వ్యవహరిస్తున్నారని సెబీ అధికారులు ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాశారని ఎకనామిక్స్ టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. ఇప్పటికే అదానీ విదేశీ సంస్థలతో అంటకాగుతున్నారనే హిండెన్‌బర్గ్ ఆరోపణలకు తోడు ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి ఆమె ఇప్పటికీ పారితోషకాలు అందుకుంటున్నారనే కాంగ్రెస్ విమర్శలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మాధాబి.. తాజాగా అధికారుల ఆందోళనతో మరింత చిక్కుల్లో పడ్డారు.మాధబి నాయకత్వంలో పని సంస్కృతి పూర్తిగా దెబ్బతిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని తమ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రతీ నిమిషం తమ సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అవాస్తవ లక్ష్యాలను విధిస్తున్నారన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పరిణామాలు తమ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. పని, జీవితాన్ని సమతూల్యం చేయలేక పోతున్నామని తెలిపారు. ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా ఏవిధమైన స్పందనా లేకపోవడంతోనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాయాల్సి వచ్చిందని అధికారులు వెల్లడించారు.

## పెరిగిన మానసిక సమస్యలు..

మాధబి వ్యవహార తీరు వల్ల తాము మానసికంగా కృంగి పోతున్నామని అధికారులు లేఖలో పేర్కొన్నారు. ఉద్యోగులేం మరమనుషులు కాదని.. కీ ఇవ్వగానే ఎక్కువ పని చేయడానికి అని వారు లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతకుముందు కార్యాలయంలో ఉన్న మానసిక ఆరోగ్య సలహాదారు వద్దకు చాలా తక్కువమంది వెళ్లేవారని.. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిందన్నారు. గడిచిన రెండు, మూడేళ్ళ నుంచి సెబీపై ఉద్యోగులకు విశ్వాసం పోతోందన్నారు. భయం పెరుగుతోందని తెలిపారు. సెబీ చరిత్రలోనే ఈ తరహాలో తమ బాస్‌పై అధికారులు బహిరంగంగా ఆందోళన వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. పని సంస్కృతిలో భాగంగా సమీక్షా సమావేశాల్లో పలు మార్పులు చేపట్టామని సెబీ పేర్కొనడం విశేషం. కానీ.. అధికారులు, ఉద్యోగులపై ఎలాంటి వేదింపులు జరగడం లేదని ఖండించకపోవడం గమనార్హం.




NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

బిజినెస్..

# ట్రాక్ మరమ్మతులు పూర్తి - పలు రైళ్ల సర్వీసులు పునరుద్ధరణ

**విజయవాడ :**

భారీ వర్షాలు, వరదలతో పలు రైల్వే ట్రాక్ లు దెబ్బతినడంతో విజయవాడ-హైదరాబాద్ మధ్య రైళ్ల రాకపోకలను దక్షిణ మధ్య రైల్వే శాఖ నిలిపివేసిన సంగతి విదితమే. అయితే వర్షాలు కాస్త నిమ్మదించిన వేళ %ౌ% తాజాగా ఈ మార్గంలో రైలు సర్వీసులను అధికారులు పునరుద్ధరించారు. మహబూబాబాద్ జిల్లా కే.సముద్రం సమీపంలో ట్రాక్ మరమ్మతులు పూర్తి కావడంతో రైలు సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌కు వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా విజయవాడ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ముందుగా పంపారు. ఆ రైలు విజయవాడ, గుంటూరు, వరంగల్ మీదుగా హైదరాబాద్ వెళ్లింది. అప్‌లైన్‌లో సర్వీసులను పునరుద్ధరించామని.. డౌన్‌లైన్‌లో బుధవారం అర్ధరాత్రికి పనులు పూర్తిచేస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే వాటిలో కొన్నిటిని దారి మళ్లించి నడుపుతోంది. కొన్ని చోట్ల దెబ్బతిన్న ట్రాక్‌ల మరమ్మతులు కొనసాగుతున్నాయి. కాజీపేట-విజయవాడ సెక్షన్‌లో వానలకు దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించే పనులు జరుగుతున్నాయి. భారీ వర్షాలతో కోతకు గురైన మహబూబాబాద్‌లోని రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు పూర్తయినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. ఇంటికన్నె %-% కే.సముద్రం మధ్య ట్రాక్ కిందిభాగం వరదకు కొట్టుకుపోగా, సుమారు 500ల మంది సిబ్బందితో పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఉదయం 9 గంటలకు మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ముందుగా ఖాళీ రేక్‌లతో సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్‌ను ట్రాక్ మీదుగా నడిపించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రయాణికులతో గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను ఈ మార్గంలో నడిపిస్తామని తెలిపారు. ఆ తర్వాత వరుసగా రైళ్ల రాకపోకలు అప్‌లైన్‌లో కొనసాగుతాయన్నారు. డౌన్‌లైన్ పనులు కూడా శరవేగంగా కొనసాగుతున్నాయని సాయంత్రం వరకు ఈ మార్గంలోనూ నడిపించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రెండులైన్లు అందుబాటులోకి వస్తే రద్దయిన రైళ్లను వరసగా పునరుద్ధరిస్తామని అధికారులు వెల్లడించారు.



# మనుగడకు పాటుపడాలి- సీఎండీ ఎన్.బలరామ్..



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్, అనిల్ భగత్ :

పర్యావరణ పరిరక్షణకు అందరూ సమష్టిగా కృషి చేయాలని సింగరేణి భవన్ వేదికగా గురువారం మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సంస్థ అధినేత సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, భావి తరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించిన వాళ్లం అవుతామని స్పష్టం చేశారు. సింగరేణి కాలరీస్ ప్రతీ ఏడాది పర్యావరణ హిత చర్యల్లో భాగంగా అన్ని ఏరియాల్లో యాజమాన్యం ఉచితంగా పర్యావరణహిత చర్యగా మట్టి వినాయక ప్రతిమలను కార్మికులకు పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా ఈ సాంప్రదాయాన్ని ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని అన్నారు. సింగరేణి భవన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు, అధికారులకు, పలువురికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభానీ, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలితరం మాజీ గని కార్మికుడు రాజం మృతి..






నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

మందమర్రి పట్టణంలోని శ్రీపతి నగర్ వాసి కోడం రాజం గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. రెండున్నర దశాబ్దాల క్రితం పదవి విరమణ చేసి నిరుపేదరికంతో కుటుంబ పోషణకు కూలి పనులు చేస్తూ జీవనం సాగించారు. కత్తుల బోను లాంటి కాలరి ప్రాంతంలో ఫ్యూడల్ వ్యవస్థ పై జరిగిన పోరాటాలను కళ్లారా చూసిన వ్యక్తిగా రాజాం సజీవ సాక్ష్యంగా నిలిచేవారు. కార్మిక సంఘం నాయకుడు వి.టి అబ్రహం కార్మికులకు చేసిన సేవలను కథలు కథలుగా చెప్పేవారు. మాల మహానాడు మందమర్రి కమిటీ వ్యవస్థాపకుడిగా పట్టణ మొదటి అధ్యక్షుడిగా సేవలు అందించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారు. రాజాం మృతి పట్ల పట్టణ మాల మహానాడు నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ మృతదేహానికి నివాళులు అర్పించారు. రాజాం మృతి తమకు తీరని లోటు అంటూ ఆదర్శమూర్తి రాజాం ఆశయాలకు అనుగుణంగా పాటుపడుతామని అన్నారు. మందమర్రి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పలిగిరి కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మార్త కుమారస్వామి, జిల్లా నాయకులు పాత వీరస్వామి, కార్మిక సంఘం నాయకులు కోడిపెల్లి రాజయ్య తదితరులు నివాళులు అర్పించారు.

# గొంతు కోసి పరారైన దుండగులను కఠినంగా శిక్షించాలి

## అనాథల హక్కుల అధ్యక్షుడు వెంకటయ్య డిమాండ్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

మహబూబ్ నగర్ లో ఇంటి ముందున్న చిన్నారి గొంతు కోసి పరారైన దుండగులను కఠినంగా శిక్షించాలని అంజలీ తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణం శ్రీనివాసకాలనీకి చెందిన బాలిక స్థానిక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న బాలికను కలసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆడపిల్లల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినప్పటికీ దుర్మార్గులు రెచ్చిపోతున్నారని, వారి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, ఇది ఎంతో ఆందోళనకరం అన్నారు. దుండగులపై కఠిన చెర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం అధికారులతో పాటు జేడీతో మాట్లాడినట్లు తెలిపారు. జేడీ వెంటనే స్పందించి మహబూబ్నగర్ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికార్లతో మాట్లాడి ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా కఠిన చెర్యలు తీసుకొంటామని, దోషులపైన కఠిన చెర్యలు తీసుకొంటామని కమిషనరెట్ అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీలు తక్షణమే అన్నీ జిల్లా కలెక్టర్స్, ఏస్పిలతో మాట్లాడి బాలలకు, అనాథలకు ప్రేత్యేక రక్షణ కల్పించాలని కోరారు. ప్రతి జిల్లాలో చెల్డ్ వెల్ఫేర్ కమిటీకి కలెక్టర్స్ ఛైర్మెన్ కానీ కలెక్టర్స్ స్పందించకపోవం వల్లే ఇలాంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయన్నారు. కావున రాష్ట్ర సీస్ వెంటనే స్పందించి అన్ని జిల్లా కలెక్టర్స్ తో ప్రత్యేక మీటింగ్స్ పెట్టి ప్రత్యేక రక్షణ కల్పించేలా ఆదేశాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

# వ్యక్తిత్వంతోనే గుర్తింపు- ఎస్.శ్యామ్ సుందర్..



నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :






మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ హాజరయ్యారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జె.పురుషోత్తం స్కౌట్ విద్యార్థులచే మార్చ్ నిర్వహించి ఉపాధ్యాయుల బృందంతో కరస్పాండెంట్ కు స్వాగతం పలికారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వేదిక పై సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం మాట్లాడుతూ ఏ వ్యక్తి ఎదగడానికైనా, విద్యార్థులు ప్రయోజకులు కావాలన్నా వారి జీవితంలో గురువుల పాత్ర కీలకం అన్నారు. గురువు అంటే కేవలం విద్య నేర్పే వారు మాత్రమే కాదని ఎవరికైనా వారి ఆశయాలకు అనుగుణంగా శిష్యులను తీర్చిదిద్దే ప్రతిఒక్కరు గురువే అని స్పష్టం చేశారు. అనంతరం కరస్పాండెంట్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో సింగరేణి పాఠశాలలకు అమోఘమైన చరిత్ర ఉందని అన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థులను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత సింగరేణికె సొంతం అన్నారు. అందుకోసం ఎంతగానో శ్రమించిన నేడు శ్రమిస్తున్న గురువుల మేలు మరువలేనిది, వెలకట్టలేనేది అని అన్నారు. విద్యను అభ్యసించే విద్యార్థులు శ్రమించాల్సిన అవసరం లేదని విద్యార్థులకు ఏకాగ్రత ఉంటే చాలని అన్నారు. వేద వ్యాసుడు, వశిష్ట మహర్షి, సాందీప మహర్షి, వాల్మీకి, శుక్రాచార్యుడు, బృహస్పతి లాంటి వారి చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. మంచి వ్యక్తుత్వంతోనే గుర్తింపు వస్తుందని, వ్యక్తిత్వం వానికి క్రమశిక్షణ ముఖ్యం అని అది గురువుల మాటలను అనుసరించడం మూలంగా సిద్ధిస్తుందని అన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే మాటల ప్రస్తావన లేకుండా నేటి విద్యార్థులను తమ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని వారు కన్నా కలలను సాకారం చేసేందుకు విద్యార్థులు ఏకాగ్రతతో క్రమశిక్షణతో చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

## శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట: నీలగిరి వార్త ప్రతినిధి

భక్తులు, ప్రజలు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ లు అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 7వ తారీకు నుండి నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ మండపాల వద్ద ఇబ్బందులు లేకుండ చూడాలన్నారు. జిల్లాల్లో ప్రశాంత వాతావరణలో ఉత్సవాలు జరుగుతాయి, మత ఘర్షణలకు ఇక్కడ తావులేదు, ఆదర్శవంతమైన జిల్లా అని ఉత్సవ కమిటీ వారు తెలిపారు. ఘర్షణలు లేని ఉత్సవ వాతావరణాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని, సోషల్ మీడియాలో వచ్చే వదంతలు నమ్మవద్దు అని, ఉత్సవ కమిటీలు ఎల్లప్పుడు మండపాల అందుబాటులో ఉండాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, నిమర్జనం అయ్యే వరకు జిల్లాలో ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తాం, సిఫ్ట్ ల వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఉత్సవాలను ఒకరిపై ఒకరు పోటీ కోసం జరప వద్దని అందరూ కలిసిమెలిసి భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు మండపాల ఏర్పాటుకు ముందస్తుగా ఆన్లైన్ అనుమతులు తీసుకోవాలని, ఎక్కడ ఏ విగ్రహం ఏర్పాటు చేశారనేది పోలీసు వారి దృష్టిలో ఉంటే భద్రత కల్పించడం సులువు అవుతుంది, సెక్టార్ల వారీగా పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తారని తెలిపారు. మండపాల ఏర్పాటు సమయంలో నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలి, మంచి కరెంట్ వైర్ ఉపయోగించాలి, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం నీటి బకెట్స్, ఇసుక బకెట్స్, వంట సోడా అందుబాటులో ఉంచుకోవాలి, ఉత్సవ కమిటీ అవారు అందుబాటులో ఉండాలి అని కోరారు. వివాదాస్పదమైన స్థలం లో మండపాలు ఏర్పాటు చేయొద్దు, రోడ్లపై ఏర్పాటు చేయొద్దు, అలాగే పరమత మందిరాలకు, హాస్పటల్ లకు, స్కూల్స్ కు, వృద్ధాశ్రామాలకు దగ్గర మండపాలు ఏర్పాటు చేయొద్దు. సామాన్యులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. నిమర్జనం శోబాయాత్ర లో ఉపయోగించే వాహనం కండిషన్ లో ఉండాలి, పిల్లలను శోభాయాత్ర వాహనాలు ఎక్కించవద్దు అని కోరారు. లక్కీ డ్రాలు నిర్వహించవద్దు. డిజెలు పూర్తిగా నిషేదమని వాటిని పెట్టినా, ప్రోత్సహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బానా సంచా నిషేదమని, భక్తి పాటలు ప్రసారం చేయాలి, రాత్రి 10 గంటల తర్వాత మైక్ లు పెట్టవద్దన్నారు. మట్టి గణేష్ ను ఏర్పాటు చేయడం పర్యావరణానికి మంచిది అని కోరారు. సోషల్ మీడియాలో వచ్చే అదంతాలను, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు, తప్పుడు సమాచారంతో ఎవ్వరూ ఉద్రేకానికి లోనై చట్ట ఉల్లంఘనకు పాల్పడవద్దు, ఏదైనా ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళతాము అన్నారు. పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉత్సవాల నిర్వహణలో ప్లాస్టిక్ ను వినియోగించవద్దని కోరారు. అధికారులు ఉత్సవ కమిటీలు సమన్వయంతో పని చేయాలని ఉత్సవాలను ప్రశాంతంగా జరపాలని అన్నారు. విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటారు ఉత్సవ కమిటీలు నాణ్యమైన విద్యుత్ వైర్ ఇస్తే విద్యుత్ శాఖ వారు కరెంట్ కలెక్షన్ ఇస్తారని అన్నారు. నిమర్జన ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు, గజ ఈతగాల్లు అందుబాటులో పెట్టడం, శానిటేషన్ చేయడం, క్రెన్స్ ఏర్పాటు, ఫైర్ సేఫ్టీ చర్యలు మొదలగు ఏర్పాట్లను సమన్వయంతో చేయాలి. అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ మతాల పెద్దలు హాఫీజ్ కలీల్, ఫక్రుద్దీన్, మజహార్, రుకుముద్దిన్, అబ్దుల్లా, జలీల్, జాని, నన్నే సాబ్, ఉత్సవ కమిటీల వారు రుక్మారావు, చకిలం రాజేశ్వర్ రావు, రమేష్, కక్కిరెని శ్రీనివాస్, అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, విద్యుత్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్, ఫిషరీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల్లో స్థానికత

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి స్థానికత వివాదంపై పూర్తిస్థాయి వాదనలను విన్న హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టత ఇచ్చింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిర్ధరణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని హైకోర్టు తీర్పు వెలువరించింది. కాళోజీ నారాయణరావు వైద్య యూనివర్సిటీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని ఆదేశించింది.మెడికల్ అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ రూల్ '3ఏ'ను చేరుస్తూ ప్రభుత్వం జీవో 33ను జారీ చేసింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ కొనసాగించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.మయూర్‌రెడ్డి, డి.వి.సీతారాంమూర్తి తదితరులు వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోందన్నారు. ఇతర రాష్ట్రాల వారితోపాటు భారతీయ మూలాలున్న ప్రవాసులు ఇక్కడ 4 ఏళ్లు చదువుకుంటే 85 శాతం స్థానిక కోటా కింద అవకాశం దక్కించుకుంటారన్నారు. దీనివల్ల తెలంగాణలో పుట్టిపెరిగిన వారికి నష్టం వాటిల్లుతుందన్నారు. స్థానిక కోటా ఇక్కడ నివాసం ఉన్నవాళ్లకే అడుగుతున్నామని, చదువుకున్నవారు అన్న దానిపై అడగడం లేదన్నారు. ఉద్యోగులు బదిలీ కావడం వంటి పరిస్థితుల్లోనూ.. అలాగే మెరుగైన విద్య కోసం.. ఇంటర్ మరో రాష్ట్రంలో చదువుకున్న తెలంగాణ విద్యార్థి స్థానికుడు కాదనడం సరికాదన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగుల పిల్లలకు అవకాశం ఇస్తామన్న ప్రభుత్వం.. ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు అవకాశం నిరాకరించడం వివక్ష చూపడమేనన్నారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ఈ జీవో తీసుకువచ్చినట్లు తెలిపారు. నిబంధనలు తీసుకువచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఈ వివాదానికి సంబంధించి ఇరుపక్షాల వారు పలు సుప్రీం కోర్టు, హైకోర్టుల తీర్పులను ధర్మాసనం ముందుంచారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





# ఈ పంట నమోదును తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్





నీలగిరి వార్త పెద్ద దోర్నాల

పెద్ద దోర్నాల మండలం జమ్మి దోర్నాల, చిన్న గుడిపాడు గ్రామాలలో ఈ పంట నమోదును వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ మండలంలో గత వారంలో కురిసిన వర్షాలకు బోర్లలో నీళ్లు రావడం తో ఎక్కువమంది రైతులు మిరప పంట సాగు చేస్తున్నారన్నారు. ఈ సాగు చేసిన పంటలను, ఈ పంట నమోదు ఈనెల15-9-2024 తేది నాటికి పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు చెప్పడం జరిగిందన్నారు. కావున రైతులు తప్పకుండా మీరు సాగు చేసిన పంటలను ఈ పంట నమో చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు హరిజన నాయక్,ఎం. రాజేంద్రప్రసాద్, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ ఏర్పాటు అవగాహనా సదస్సు



ఏలూరు జిల్లా, నీలగిరి వార్త

ఏలూరు జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ మరియు పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఈరోజు అనగా ది 05-09-2024 నాడు జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ నందు జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ నందు జీలుగుమిల్లి మండల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో అవగాహనా సదస్సు ను ఏర్పాటు చేసి వారికి గణేష్ ఉత్సవాలు గూర్చి సూచనలు పాటించవలసిన జాగ్రత్తలు తెలియపరచారు గణేష్ ఉత్సవం కొరకు ఆన్లైన్‌లో సైట్ ద్వారా మరియు వాట్సాప్ నెంబర్ 7995095800 ద్వారా పర్మిషన్ ఏవిధంగా అప్లై చేసుకోవాలి అని వారికి తెలియపరచినారు గణేష్ ఉత్సవాలు ఆరంభం నుం చి ముగింపు వరకూ ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా జరిగేలా చూడాలని తెలియపరచినారు అదే విధంగా ఉత్సవాలు సమయం లో ఎటువంటి అస్లీలా నృత్యలు, అవంచనీయ కార్యక్రమాలు జరుగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలి అని తెలియపరచినారు నిమజ్జనం సమ యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసి గణేష్ ఉత్సవాలు ముగింపు వరకూ ఉత్సవ కమిటీ వారు పోలీస్ వారు చెప్పిన జాగ్రత్తలు పాటించి ఉత్సవాలు జరుపుకోవలసినదిగా తెలియపరచినారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం పనులు సామాజిక తనిఖీ

**ప్రాజెక్టు అధికారి అర్జున్ రావు**



నీలగిరి వార్త పెద్ద దోర్నాల

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలంలోని నూతన మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ను సామాజిక తనిఖీ ప్రాజెక్టు అధికారి అర్జున్ రావు, ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి అర్జున్ రావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులలో చిన్న చిన్న పొరపాట్లు సహజముగా జరుగుతాయన్నారు. గత సామాజిక తనిఖీ లోజరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా అధికారులు సిబ్బంది సరి చేసుకోవాలని అన్నారు. పెద్దదోర్నాల మండలంలో నూరు శాతం పనులు ఎక్కడ కూడా జరగలేదని అన్నారు. అసంపూర్ణంగా ఉన్న పనులను పూర్తి చేయాలని,అధికారులకు ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో విజన్స్ అధికారిని ఝాన్సీ రాణి, నిర్మల దేవి, ఏపీ డి వెంకటస్వామి, ఏపీ డి పెద్దదోర్నాల మండల ప్రజల సోషల్ ఆడిట్ పర్యవేక్షణ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీచర్స్ డే

**ఉపాధ్యాయులు దేశ అభివృద్ధికి ఎన్నెముక లాంటివారు.**

**ఎంఈఓ బి..రామదాసు నాయక్.**

నీలగిరి వార్తపెద్ద దోర్నాల.



టీచర్స్ డే ను దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారము ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి. రామదాసు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ అభివృద్ధికి వెన్నుముక లాంటి వారిని, భవిష్యత్ పౌరుల ను తీర్చిదిద్దంలో వారికి వారే సాటి అన్నారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపాధ్యాయునిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన వ్యక్తి అని అన్నారు. ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పూలమాల తో, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విశ్రాంతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు: జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా సాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లాలోని 28 మంది ఉపాధ్యాయులను శాలువా, ప్రశంస పత్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజంలో మీ పాత్ర చాలా గొప్పదని, మిమ్ముల్ని మార్గదర్శకులుగా తీసుకొని మీ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇప్పుడు మీ వద్ద చదివేవాళ్ళు 10, 20 సంవత్సరాలలో ఉన్నత స్థానంలో ఉంటారని, ఉపాధ్యాయుల సహకారం వలననే మనమందరం ఈ స్థాయికి చేరుకున్నామని మనల్ని మన ఉపాధ్యాయులు ప్రోత్సహించిన మాదిరిగానే మీరు కూడా విద్యార్థులకు గుణాత్మక బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పాఠశాలలలో 100% పనులు పూర్తి చేయడం జరిగిందని అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతి ఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీయాలని,



రానున్న పదవతరగతి పరీక్షలలో జిల్లాను టాప్ 5 లో ఉంచేలా కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సాహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తూ నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. గురుకుల విద్యాలయాలలో విద్యార్థులు కుటుంబాలకు దూరంగా ఉంటారని వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురువుల ఔన్నత్యాన్ని గుర్తు చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఈ సందర్బంగా జిల్లాలో విద్యారంగంలో జరుగుతున్న ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యాశాఖ సమన్వయ కర్తలు ఉమారాణి, వేణుగోపాల్, నాగవేందర్, కృష్ణ చైతన్య, వెంకట రమణ రావు,జిల్లా పరీక్షల విభాగ అసిస్టెంట్ కమీషనర్ బలరాం, పరీక్షల విభాగ కార్యదర్శి నీలం లింగం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, నోడల్





అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఆడబిడ్డ పై అత్యాచారానికి పాల్పడిన కిరాతకుడుని వెంటనే ఉరి తీయాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ లో ఆదివాసీ ఆడబిడ్డ పై అత్యాచారానికి పాల్పడిన షేక్ మఖ్దూమ్ అనే కిరాతకుడుని వెంటనే ఉరి తీయాలని, మరియు ఇలాంటి దురాఘాతాలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా మహిళా మోర్చా, గిరిజన మోర్చా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టి అనంతరం బస్ స్టాండ్ వద్ద తెలంగాణ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డ పై అత్యాచారం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహరిస్తుందని, తెలంగాణలో గిరిజన ఆదివాసి మహిళలకు రక్షణ లేకుండా పోయిందనీ వాపోయారు. ఆసిఫాబాద్ జైనూరు మండలంలో ఆదివాసీ మహిళపై అత్యాచారం, హత్యాయత్నం చేసిన ముస్లిం వ్యక్తి మద్దుమ్ తో పాటు మిగతా ముగ్గురు నిందితులను వెంటనే ఉరితీయాలని, అత్యాచారం జరిపిన నిందితులను వెంటనే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరిశిక్ష విధించాలని బాధిత మహిళకు కోటి రూపాయలు ఎక్స్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలి అంటే నిందితులను ఉరి తీయటమే సరియైన నిర్ణయం అని అన్నారు. చర్యలు తీసుకోక పోతే ఉద్యమం పెద్ద యెత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు హరిక, కాట్రోత్ రవి, రాజు, రంజిత్, నరేష్, రెడ్డి, లింగం, బలమని, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

గణేశ్ నవరాత్రులు, మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కోరారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో శాంతి కమిటీ సభ్యుల, మున్సిపల్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ట్రాన్స్ కో, ఫైర్ తదితర శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో ఉత్సవాలకు పెట్టింది పేరని, ఏడాది సైతం ప్రశాంత వాతావరణంలో శాంతి యూతంగా నిర్వహించుకోవాల్లన్నరు. గణేశ్ మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సంబంధిత



శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతుల విషయంలో సమాచారం అందించాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం వరకు పోలీస్ బందోబస్తు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, ఫైర్, అంబులెన్స్ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ తెలిపారు. ఇదే సమయంలో



మిలాద్-ఉన్-నబీ పండగ కూడా ఉంటుంది కాబట్టి అధికారులు మత పెద్దలు పరస్పర అవగాహన సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా పోలీస్, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి,అనూష ప్రసన్న, చాట్ల వంశీకృష్ణ, మోటూరి శ్రీకాంత్, అంజల్ రెడ్డి మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా ప్రజలకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి పర్యావరణహితమైన మట్టి గణపతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో వినాయకుని ప్రతిమలను పూజించడం, అనంతరం నీటి వనరులలో నిమజ్జనం చేయడం మన సాంస్కృతిలో భాగమని అన్నారు. ఆనందంగా జరుపుకునే ఈ పండుగ వలన పర్యావరణానికి అపాయం కలుగకూడదని రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా మట్టి వినాయకులను సిద్ధం చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బందితో పాటు, మున్సిపాలిటీలు, మండల పరిషత్



కార్యాలయాల్లో కూడా మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి, సిపిఓ రాజారామ్, జెడ్పి సీఈఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ బావయ్య వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఓ అలికిడికి పిట్టలన్నీ...





ఎగిరి పోయినట్టు..
నలభై ఏళ్ళ కిందట
ఆ చెట్టును వదిలేశాం...
మళ్ళీ ఇప్పుడు ఆ చెట్టు
గురుతుకు వచ్చింది
అంతే గోల్కొండ ఖిల్లా
లో ఉన్నా గవర్నమెంట్ హై
స్కూల్ మళ్ళీ చిలుకలు
వాలినా చెట్టులా
కాబోతుంది...1984-85
లో పదవ తరగతి
ఇక్కడే చదువుకున్నాం..
అప్పటి మిత్రులమంతా
కూడబాల్లుక్కొనిజి
ఈరోజు అనగా 5/09/2024
గురువారం నాడు...
రీ యూనియన్
మీటింగ్ పెట్టుకున్నాం..
అమ్మాయిలు అబ్బాయిలం
అంతా కలిసి నాటి
టీనేజి వైరాలను
మరిచిపోయి..
గుడ్ ఓల్డెన్ డేస్
స్మృతుల ను
కలబోసుకోబోతున్నాం...
ఈరోజు టీచర్స్ డే
కావటం మరో
విశేషం...
అందుబాటులో ఉన్న
గురువులను ఆహ్వానించి.
సన్మానిస్తున్నాం
మరిచిపోని...
మరువలేని..
మధుర జ్ఞాపకాలను
నెమరు వేసుకోబోతున్నాం
బక్షిగారి రమేష్
లాంగర్ హౌస్
హైదరాబాద్.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనమైన సన్మానం



ఎల్కతుర్తిమండలం నీలగిరి వార్త ప్రతినిధి(కొలిపాక శ్రీనివాస్)
ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామపంచాయతీ కార్యదర్శి గంగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులను పూలమాలలతో మరియు శాలువలతో సన్మానం తో పాటు స్కూల్ పిల్లలకు మరియు గ్రామ ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో బొంకూరి సుధాకర్ సుంకనపల్లి రవీందర్ కుడితాడి రవి కరోబార్ బొంకూరి కార్తీక్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



జహీరాబాద్ నీలగిరి వార్త 05:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం పస్తాపూర్ తమ్మడపల్లి కొత్తూరు తదితర గ్రామాలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తమ సిబ్బందితో కలిసి గురువారం సందర్శించారు. గత వారం రోజుల క్రితం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పెసర, మినుము, సోయా, పత్తి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పరిశీలించి అధికారులకు నష్టపోయిన పంటల వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ సహాయ సంచాలకులు బిక్షపతి వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉపాధ్యాయుడికి ఉంది

**ఎస్‌వీపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
విద్యార్థుల జీవిత గమ్యాన్ని మార్చి వారిని సరైన మార్గంలో నడిపించే శక్తి ఒక ఉపాధ్యాయుడికి ఉంటుంది. అలాగే ఉపాధ్యాయుడు అనుకుంటే దేశ భవిష్యత్తును కూడా మార్చగలడు. అలాంటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం శుభపరిణామం అని ఎస్‌వీపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్ అన్నారు. టీచర్స్ డే ను పురస్కరించుకొని గురువారం వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య సభ్యులు ఎస్‌వీపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను, గురుశిష్యుల సంబంధాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.శైలశ్రీ, డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, బాబురావు, రవి కుమార్, లాలూ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే







జహీరాబాద్ నీలగిరి వార్త 05:
జహీరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు కె.మాణిక్ రావు ఆధ్వర్యంలో వినాయక చవితి ( నిమజ్జనం), మీలాద్ ఉన్ నబి పండుగలకి సంబదించిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు జహీరాబాద్ ఆర్డీఓ, డిఎస్పీ , మున్సిపల్ కమీషనర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాణిక్ రావు వినాయక నిమజ్జనం, మీలాద్ ఉన్ నబి పండుగలు ఒకే సారి రావడంతో సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రారంభం నుంచి ముగిసేంత వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ శాఖ అధికారులు గణపతి మండపాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని ఏర్పాట్లు చేయాలని వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిదంగా అర్ %డ% బి అధికారులు ఇబ్బందులు కలుగకుండా శోభాయాత్ర జరిగే రూట్లలో గుంతల మరమ్మతులు చేసి విగ్రహాల తరలింపులో ఆటంకం లేకుండా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం చేయాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పోలీస్ శాఖ అధికారులకు ఆదేశించారు. అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఫైర్ ఇంజన్ లను అందుబాటులో ఉంచాలని అని సూచించారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ లు, మందులను సిద్దంగా ఉంచాలని అని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారింజ వద్ద, పట్టణ ప్రధాన కూడళ్లలో లైట్లు, మండపాల వద్ద కరెంట్ తీగులను సక్రమంగా ఉండే విధంగా చూడాలని విద్యుత్ సిబ్బంది తో అన్నారు.
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్డి చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, నాయకులు తంజిమ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలలో పర్యటించిన టిఎస్ఎఫ్డి చైర్మన్ గిరిధర్ రెడ్డి

- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలి
- పర్యావరణమే అందరికీ రక్షణ
- మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేసిన సెట్విన్ చైర్మన్





జహీరాబాద్ నీలగిరి వార్త 05:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అల్లీపూర్, మూసా నగర్, ఫయాజ్ నగర్ కాలనీలలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాలోనివాసుల సమస్యలను వారితో అడిగి తెలుసుకొన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెడిపోయిన రోడ్లు, మురికి కాలువల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశించారు. అనంతరం జహీరా బాద్ నుండి అల్గోల్ వేళ్ళే దారిలో బ్రిడ్జి పనులు, రోడ్డు పనులను వేగవంతం చేసి పనులను తొందరగా పూర్తి చేయ్యాలని సంభందించిన అధికారులకు ఆదేశించారు. భారీ వర్షాలతో నిండుగా నిండిన జహీరాబాద్ మండలం కొత్తూరు నారింజ ప్రాజెక్టును పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం వినాయక చవితి పండుగ సందర్భంగా జహీరాబాద్ మున్సిపల్ భవనంలో ఏర్పాటు చేసిన అన్ని శాఖల అధికారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, పరిశుభ్రత విషయంలో ఎక్కడ నిర్లక్ష్యం చెయ్యకుండా ఉండాలని, పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. పర్యావరణమే అందరికీ రక్షణ అని, జహీరాబాద్ మున్సిపల్ భవనంలో మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సార్వజనిక్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు పంటలు, వృధాగా పోతున్న నారింజ నీటిని అరికట్టాలి

- పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి
- వర్షపు నీటితో గుంతల రోడ్లతో ప్రయాణికుల నరకం
- నారింజ నీటిని కాపాడి ఆయకట్టు రైతులకు నిరందివ్వాలి
- మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం





జహీరాబాద్ నీలగిరి వార్త 05:
జహీరాబాద్ నియోజకవర్గం లో గత 5 రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో మాజీ ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి రోడ్లు, పంటలను, నారింజ డ్యామ్ ను గురువారం పరిశీలించడం జరిగింది. భారీ వర్షాలు పడటం వల్ల నీరు వెళ్లే నాళాలను వాగులను కబ్జాచేయడం కుదించడం వాటిని దారి మళ్లించడం వలన వర్షపు నీరు ముందుకు వెళ్లే దారి లేక రోడ్లపైకి, ఇండ్ల లోపలికి నీరు రావడం జరిగిందని పేర్కొన్నారు దీనిపై గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది కానీ అదికారులు సకాలంలో చర్యలు చేపట్టనందున ఈ ముప్పు జరిగిందని ఆరోపించారు. ఈ వర్షాలకు పంటలకు నష్టం జరిగిందని ముఖ్యంగా పెసర, మినుము, పత్తి, టమాటా, ఇలా చేతికి వచ్చిన పంటలన్నియు నీళ్ల పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పర్యటించి పంటలను పరిశీలించి పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించే విదంగా చూడాలని కోరారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఏ రోడ్లు చూసిన రోడ్లు దెబ్బ తిని గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు నిలబడి నాళాలను తలపిస్తున్నాయన్నారు. ఉదాహరణకు అల్గోల్, అల్లానా రోడ్లు ఇందుకు నిదర్శనమని ఆ ఆరోడ్లన్నీ గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిలబడటంతో వాహనదారులకు ప్రయాణం అంటేనే ఈ రోడ్లు నరకానికి రహదారుల్లా తయారయ్యాయని తెలిపారు.
నారింజ ఈ వర్షాల వల్ల వరద తాకిడితో నిండుకుండాల కనిపిస్తున్నదని ఇది చాలా సంతోషకరమైన విషయమని, ఒక గేటు కూడా ఎత్తడం జరిగిందని మిగతా గేట్ల పైనుండి నీటి ప్రవాహం పోతున్నది గేట్ల పరిస్థితి చూస్తే సరిగ్గా లేవని కావున ఆగేట్లను మార్చాల్సిన అవసరమున్నదని తెలిపారు. అదే విదంగా వృధాగా పోతున్న నీటిని అరికట్టాలి క్రింది బాగంలో చెక్ డ్యాంల ఏర్పాటుకు ప్రతిపాదనలు పెట్టి వృధా నీటిని అరికట్టి చుట్టు ప్రక్కల భూగర్భజలాలను పెరిగే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. నారింజ క్రింద ఉన్న 3000 ఎకరాల ఆయకట్టుకు నిరందించే విదంగా చర్యలు చేపట్టాలని, నారింజను ఆదునికరించి ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జి.నర్సింలు, షాహీద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సురేష్



జహీరాబాద్ నీలగిరి వార్త 05:
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఝరాసంగం మండలం క్రిష్ణాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల నుండి యం.సురేష్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును పొందారు. తన సేవలను గుర్తించి ఎంపిక చేసినందుకు మండల విద్యాధికారి, జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ, విద్యార్థుల అభివృద్ధికై మరింత కృషి చేసేలా బాధ్యత పెరిగిందని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పార్లమెంటు సభ్యుడు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, జిల్లా అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, డి.ఆర్.ఓ. తదితరులు పాల్గొన్నారు.

## రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





జహీరాబాద్ నీలగిరి వార్త 05:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రంజోల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "భారత రత్న" డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా ముందుగా డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమ గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతీ ఉపాధ్యాయుడూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి అభ్యున్నతి వెనుక ఒక ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు అభిలాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు స్కూల్ షూసెస్ సరఫరా**



జహీరాబాద్ నీలగిరి వార్త 05:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంగం మండలం మేడ్పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో కాంగ్రెస్ యువ నాయకుడు అభిలాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థి విద్యార్థినులకు ఉచ్చితంగా స్కూల్ షూసెస్ సరఫరా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఎస్ఐ నరేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్తార్ పాటిల్, చైర్మన్ లక్ష్మణ్, పాషా పటేల్, శివన్న, శ్రీకాంత్, ముజీప్, పరమేష్, శేఖర్, మజార్, మహేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెడుతున్న కెనరా బ్యాంక్ సిబ్బంది

- రైతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్
- లిఫీల్డ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలంటున్న రైతులులి




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం
తీసుకున్న రుణాల రెన్యువల్ కోసం బ్యాంకుకు పోతే రైతులపై కెనరా బ్యాంక్ సిబ్బంది అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. మండల పరిధిలోని పూలపల్లి ( నారే గూడా) కెనరా బ్యాంకులో పనిచేసే ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్ రైతుల పట్ల అసభ్యకరంగా, అవమానకరంగా మాట్లాడుతున్నారని పలువురు రైతులు పేర్కొన్నారు. తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయడానికి పోతే పది రోజుల నుంచి బ్యాంకు చుట్టూ తిరుగుతున్న రెన్యువల్ చేయకపోవడమే కాకుండా రైతుల పట్ల ఫీల్డ్ ఆఫీసర్ దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు రైతులు పేర్కొన్నారు. రైతుల పెట్ల బ్యాంకు అధికారులు సిబ్బంది ప్రవర్తించడం ఇంతవరకు సమంజసమని పలువురు పేర్కొంటున్నారు. తీసుకున్న రుణాలను రెన్యువల్ చేయడానికి వారం పది రోజులు బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారని,,, ఎందుకు ఆలస్యమైతుందని అడిగితే రైతులపై అసభ్యంగా ప్రవర్తించడం, నూటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, సకాలంలో రుణాలను రెన్యువల్ చేయకుండా రైతుల పట్ల కరంగా దురుసుగా ప్రవర్తిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ పై చర్యలు తీసుకొని రుణాలు సకాలంలో చెల్లించాలని, రెన్యువల్ చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై కెనరా బ్యాంక్ డిఎం చక్రధర్ రెడ్డిని సంప్రదించగా రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గుత్తఅమిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య

**డైరీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఇమ్మడి భద్రయ్య**

**శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రయ్య**

**దేవరకొండ కు రావాల్సిందిగా అభ్యర్థించిన ఇమ్మడి భద్రయ్య**



దేవరకొండ నీలగిరి వార్త

గుత్తా సుఖేందర్ రెడ్డి వారసుడిగా ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితులైన సామ్యుడు మితభాషి నిఘర్వి స్నేహశీలి మృదుస్వభావి అయిన గుత్త అమిత్ రెడ్డి ఎలాంటి పదవులు అయినా వాటిని చేపట్టగల సమర్థత వారికి సొంతమని దేవరకొండ ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య అన్నారు.తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని గురువారం ఎల్ఐసి ఏజెంట్ ఇమ్మడి భద్రయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ డెవలప్మెంట్లో కంటికి మించిన తనయుడు అనిపించుకోవాలని ఆయన మనసారా కోరుకున్నారు. త్యాగానికి మారుపేరుగా గుత్త వంశమని ఎందరో గల్లీ లీడర్లను సైతం శాసనసభలో కూర్చోపెట్టిన గొప్ప నాయకత్వ లక్షణాలున్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన కుమారుడిని మరింత బలపరుస్తూ డైరీ చైర్మన్కు వన్నెతెస్తారని ఆకాంక్షించారు.

# జిల్లా ఉత్తమ పీ.డీ.అవార్డు గ్రహీతగా రంగా నాయక్

**ముదిగొండ జిల్లా పరిషత్ హై స్కూల్ పి.డి .రంగా నాయకుని వరించిన అవార్డు**

**క్రీడారంగంలో విశిష్ట సేవలు**

**గుర్తించిన జిల్లా విద్యాశాఖ**

**మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రం జ్ఞాపిక అందుకున్న రంగా నాయక్**

**భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని మంత్రి ఆకాంక్ష**

**అవార్డు మరింత బాధ్యతను పెంచింది ముదిగొండ జిల్లా పరిషత్ హై స్కూల్ పిడి రంగానాయక్**





దేవరకొండ నీలగిరి వార్త

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా విద్యాశాఖ అవార్డులను బహుకరణ చేశారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పిడిగా పనిచేస్తున్న రంగనాయకును ఉత్తమ పీడీగా గుర్తిస్తూ నల్లగొండలో గురువారం మంత్రి శాలువాతో అవార్డు పత్రంతో పాటు జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా రంగా నాయక్ మాట్లాడుతూ తాను విద్యార్థులకు ఆటల్లో ప్రతిభ కనపరిచే విధంగా పనిచేసినందుకుగాను ఉత్తమ పిడిగా అవార్డును బహూకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దేవరకొండ మండల ఎంఈఓ ఉపాధ్యాయులకు పిడీలకు పిఈటిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బిజేపి ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జిగా వంగూరి రమేష్



మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 6

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం చందుపట్ల గ్రామానికి చెందిన వంగూరి రమేష్ కు బిజెపి ఎస్సీ మోర్చా ఖమ్మం ఇన్చార్జిగా నియమించడం జరిగినది ఈ సందర్భంగా వంగూరి రమేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో బిజెపి ఎస్సీ మోర్చా ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమించినందుకు తెలంగాణ బిజెపిలో పనిచేస్తూ దళితుల మీద జరుగుతున్న దాడులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేవెళ్లలో దళితుల కోసం చేసిన వాగ్దానాలు నెరవేర్చే విధంగా ఉద్యమం చేస్తూ దళిత వాడల్లో ప్రతి గ్రామంలో తిరిగి పార్టీని ముందుకు నడిపించి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు నాకు ఈ అవకాశం ఇచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సెంట్రల్ మంత్రి జి. కిషన్ రెడ్డి కి బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎక్స్ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు వి. అశోక్ సి. హెచ్. సాంబమూర్తి కె. రాములు బిజెపి కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి మరియు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన పట్టణ పోలీసులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ లో వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులను బ్రీత్ అనలైజర్ తో టెస్టులు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు ఈ సందర్భంగా సిఐ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు నివారించాలని తెలిపారు ఇక్కడ ఎస్సైలు రమేష్ అంజయ్య పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**చిత్రియాల హై స్కూల్ పిఎస్ లలోని ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి రాధాకృష్ణన్ఆదర్శం**

**ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన రాధాకృష్ణన్**

**ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది**

**ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మన విధి**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన లయన్స్ క్లబ్ ఆప్ మిత్ర ఉపాధ్యాయులు**

**ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం కోసం నిస్వార్థంగా పనిచేసేది ఉపాధ్యాయులు**







దేవరకొండ నీలగిరి వార్త

ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే గురువు తర బాధ్యత ఉపాధ్యాయులదని ఉపాధ్యాయులను సంస్కరించుకోవడం మన అందరి విధి అని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షుడు కూరేళ్ల కృష్ణమాచారి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామంలో హై స్కూల్ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శమని తెలిపారు ఆయన జీవితం తెరిచిన పుస్తకం అని ఒక ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలు అందిస్తూ రాష్ట్రపతిగా పనిచేసిన గొప్ప వ్యక్తి అది ఉపాధ్యాయుడు కావడం ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమని మానవీయ విలువలు కలిగిన మహానీయులలో సర్వేపల్లి ఒకరు అని పేర్కొన్నారు. ఉపాధ్యాయ లోకం లేకపోతే సమాజంలో అంధాకారమని తెలిపారు. అజ్ఞానమనే అంధకారం నుండి జ్ఞాన జ్యోతులను వెలిగించి విద్యాదానం చేసే గురువులు గురు ప్రపంచం ఉన్నంతవరకు వారి సేవలు కొనసాగుతూనే ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం మహేష్ , జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ అంకం చంద్రమౌళి , వనం చంద్రశేఖర్, డి.సీ.లు మాదిరెడ్డిసంధ్యారెడ్డి, చేరుపల్లి జయలక్ష్మి, జరుపుల జాగృతి, గాజుల యాదమ్మ, ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్ నాయక్ ,ఠాకూర్ నాయక్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు సైదులు, విజయ్ కృష్ణ, శ్రీనివాసులు, కోమలి ,ఇందిరా, కనకమహాలక్ష్మి, తిరుపతయ్య, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంబరాలు**

**ఉపాధ్యాయులకు ఆదర్శం సర్వేపల్లి రాధాకృష్ణన్**

**భారతదేశం గర్వించదగిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్**

**ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన సర్వేపల్లి**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించిన పాఠశాల యజమాన్యం**





దేవరకొండ నీలగిరి వార్త

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా అటు రాష్ట్రపతిగా అత్యుత్తమ సేవలు అందించి భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని దేవరకొండ పట్టణ కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నతి కోసం తమ జీవితాలను ధారపోస్తారని ప్రపంచ దేశాలలో భారతదేశం లో ఉపాధ్యాయలకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. అంధకారం నుండి జ్ఞాన జ్యోతులను వెలిగించి విద్యార్థులను ఉన్నతిగా తీర్చడం కోసం ఉపాధ్యాయులకు కృషి చేస్తారని వరదలు ప్రతి సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పిఈటిలు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థ సంస్కారం

**ఉపాధ్యాయ దినోత్సవం మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**

**బస్సుల్లో ప్రయాణిస్తున్న ఉపాధ్యాయ మహిళలకు సన్మానించడం గొప్ప సంస్కారం**

**ఆర్టీసీ డిపో మేనేజర్ అధికారులను ప్రశంసల జల్లులు కురిపిస్తున్న ఉపాధ్యాయ మహిళలు ప్రజలు**

**సమాజంలోని ప్రతి ఒక్కరూ గౌరవించుకోవడం మా సంస్థ ముఖ్య ఉద్దేశం డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు**

**రోడ్డు రవాణా సంస్థకు ప్రయాణికులే ముఖ్యం**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేవరకొండ బస్ స్టేషన్లో రెగ్యులర్గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే పలువురు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. గురువులను పూజించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆర్టీసీ బస్సులోనే ఎక్కువగా ప్రయాణిస్తారని వారికి సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్,05:





మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో సెప్టెంబర్ 5న ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారుఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యా యులకు మెమేంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల వద్ద గట్టి భద్రత ఉంచాలి



**జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈవీఎంల వద్ద గట్టి పోలీసు భద్రత ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పోలీస్ మరియు రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల ఈవిఎమ్ గోడౌన్స్ను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించి గోడౌన్ లో సీసీ కెమెరా పర్యవేక్షణలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌను సందర్శించి ఈవీఎంల భద్రతను పరిశీలించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.



# వర్షాల మూలంగా కూలిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలి

**ఇండ్లు కూలిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. సామాజిక కార్యకర్త గంధం సైదులు'**

**కూలిపోయిన ఇండ్లను పరిశీలిస్తున్న రెవెన్యూఇన్స్పెక్టర్ రామారావు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త:సెప్టెంబర్ 5

మునగాల:గతనాలుగురోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా మునగాల మండలంలో అనేక ఇండ్లు నేలమట్టం అయ్యాయని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు డిమాండ్ చేశారు. గురువారం మునగాల మండలంలోని బరాకత్ గూడెం, కలకోవ, మునగాలలో వర్షాల మూలంగా కూలిపోయిన ఇండ్లను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావుతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనాలుగు రోజులుగా భారీ వర్షాలు రావడం మూలంగా గ్రామాల్లో అనేక ఇండ్లు కూలిపోయాయని దీంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులుఅన్ని గ్రామాలలో పర్యటించి ఇండ్లు కూలిన వారికి నష్టపరిహారంతో పాటుఇందిరమ్మ ఇల్లుమంజూరు చేసిఆదుకోవాలని డిమాండ్ చేశారు. వారికిప్రభుత్వం నిత్యవసర వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మైనార్టీ నాయకులు దస్తగిరి వార్డ్ మెంబర్ దేరవం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## జిల్లా కన్వీనర్‌గా వారాల దేవయ్య ఎన్నిక



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం కార్యాలయం వేములవాడ నందు జరిగిన కళాకారుల సమావేశమునకు రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు కళా సంస్థల న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ సలహాదారులు బొజ్జ కనకయ్య జిల్లా సమైక్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు జిల్లా సమైక్య అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ ఉన్నారు పోశెట్టి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమాకారుల అడ్ హాక్ కమిటీ ని ప్రకటించనైనది జిల్లా కన్వీనర్ వారాల దేవయ్య జిల్లా కో కన్వీనర్ బొడ్డు నారాయణ మారుపాక శంకర్ జిల్లా కో కన్వీనర్ మాన్వాడ లక్ష్మీనారాయణ జిల్లా కో కన్వీనర్ బుర్రి శంకరయ్య జిల్లా కో కన్వీనర్ కనపర్తి హన్మండ్లు ప్రకటించనైనది అనంతరం ఎన్నికైన కళాకారులను కనకయ్య బొడ్డు రాములు సావన పల్లి శ్రీనివాస్ డాన్స్ మాస్టర్ మారం ప్రవీణ్ యూట్యూబ్ కళాకారులు గుమ్మడి రాజేశం వెదిరే రవి మిద్దె వినీత్ అన్నారపు హరీష్ చిలుముల రమేష్ తదితరులు పాల్గొన్నారు ఘనంగా సత్కరించి తెలియజేశారు అనంతరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్లపోశెట్టి మాట్లాడుతూ ఈ నెల 8న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్యాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ నూతనంగా ఎన్నికైన కన్వీనర్ కో కన్వీనర్ల పూర్తి బాధ్యత తీసుకొని ఈ చైతన్య యాత్రలో ఈ జిల్లాలోని కళాకారులందరినీ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## రుద్రంగిలో మృతుల కుటుంబాలకు చల్మెడ పరామర్శ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండల కేంద్రంలో ఇటీవల గల్ఫ్ నుంచి వచ్చి అనారోగ్యానికి గురై మృతి చెందిన అన్నవేణి స్వామి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ కార్యకర్త గెంటే ప్రశాంత్ తాత గడ్డం రాజం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అలాగే గుండెపోటుతో మృతి చెందిన నోముల రవి మృతదేహానికి నివాళులర్పించి అలాగే ఎర్రం లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట సెస్ డైరెక్టర్ గంగారం రాఘవరెడ్డి గంగ మహేష్ దయ్యాల కమలాకర్ మంచే రాజేశం చెప్యాల గణేష్ తలారి నరసయ్య ఉప్పులేటి గణేష్ కొండయ్య పెద్దులు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

దేవునిపల్లి డబుల్ బెడ్ రూమ్ శివారులో అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి.గురువారం రోజున కామారెడ్డి పటంలోని దేవుని పల్లి డబుల్ బెడ్ రూమ్ శివార్లో నివాసముంటున్న షేక్ ముక్తార్, షబాన కుమారుడు, షేక్ రియాజ్ వయసు 21, అనారోగ్యంతో చనిపోగా వెంటనే ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ఈ సందర్భంగా వారికి ఆర్థిక సాయం అందజేశారు మాట్లాడుతూ, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మన ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి దోమల నివారణకు మున్సిపాలిటీ చర్యలు చేపడుతుందని తెలియజేశారు.

## సింగూర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి ఎత్తివేత

### పూర్తి నేటి సామర్థ్యానికి సింగూర్ ప్రాజెక్ట్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకు 45 వేల క్యూసెక్కులు వరద నీరు ఇన్ ఫ్లో వస్తున్నది. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి దిగువ భాగానికి విడుదల చేయడానికి ఇరిగేషన్ శాఖ అధికారులు సన్నాహాలు జరుపుతున్నారు. నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు , చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్లరాదనిహాఅధికారుల విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామిలో అవకతవకలపై చర్యలు తప్పవు






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీబీపేట్‌లో ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలపై జిల్లా అధికారులకు నివేదిస్తామని, వారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటారని ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ డిఆర్పి, ఎస్ఆర్పి తెలిపారు. బీబీపేట మండలంలో రెండు కోట్లకు పైగా ఉపాధి హామీ పథకం పనులపై వివిధ గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. సామాజిక తనిఖీ మండల వేదిక కార్యక్రమంలో ఆయా అవకతవకలపై తెలియజేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన అవినీతి అవకతవకలపై జిల్లా అధికారులకు నివేదికలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో 1229 రోజులుగా పేదలకు అన్నదాన కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1229 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు భక్తులకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా గోగికారి ఇంద్రాణిబాయి వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మరియూ విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి: ఎస్సై రాజశేఖర్





నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మందమర్రి పట్టణ ఎస్సై రాజశేఖర్ గురువారం పోలీస్ స్టేషన్ వేదికగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నుంచి కొలువుదీరానున్న గణనాదులకు ఏర్పాటు చేసే మండపాల వివరాలను తప్పనిసరిగా ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలని కోరారు. మండపాల నిర్వహికులు వారి వివరాలను మండపంలో సూచికలపై ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ వారి సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. దేశ ధర్మాసనం ఉత్తర్వుల మేరకు రాత్రి పది గంటల వరకు మాత్రమే స్పీకర్లును వినియోగించాలని అనంతరం బంద్ చేయాలని, ఎట్టిపరిస్థితుల్లో శబ్ద కాలుష్యం అయిన డిజె' లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, ఉద్యోగులు, మండపాల నిర్వహికులు, ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, ఏ.ఎస్ఐ మజీద్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :



మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధ కృష్ణ చిత్ర పటానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎ. నవీన్ కుమార్ ఇతర ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎ.నవీన్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానం పొందే విశిష్ట వ్యక్తిత్వం గురువుదేనని,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసి జీవితాన్ని మలిచే శిల్పి గురువు అని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ ఎండీ. ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర. సంపత్ కుమార్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి సునీత, తిరుమల ఇతర ఉపాధ్యాయుల బృందం, పాల్గొన్నారు.

## మూగ జీవాల వేదనను తీర్చి గొప్ప మనసును చాటుకున్న విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న సుమారు 20 ఆవులు కోడెలను ఒకదగ్గరికి చేర్చి, విపరీతంగా పెరిగిన వాటి డెక్కలను తొలగింపజేసిన వెటర్నరీ డాక్టర్లు అభిలాష్ సిబ్బంది చాలా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారంటూ విప్ ఆది పని తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు హిందూ సంఘాల నాయకులు గో సంరక్షకులు జంతు ప్రేమికులు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్ వెటర్నరీ డాక్టర్ అభిలాష్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు హిందూ సమితి కార్యకర్తలు కిషోర్ కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన నాయకులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లింగంపెట్ మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు అందరికి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని ఒక డాక్టర్ కావాలన్నా ఒక ఆఫీసర్ కావాలన్నా ఒక ఇంజనీర్ కావా లన్నా ఉపాధ్యాయుల వల్లే అది సాధ్యం ఆవుతుంది అని ,ఉపాధ్యాయుల సేవలు కృషి మరువలేనివి అని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వెంకటరాములు, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు నారా గౌడ్ ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ మైనారిటీ సెల్ రఫీయుద్దీన్ మరియు కాంగ్రెస్ నాయకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రెండు బస్సులు ఒకేసారి రావడంతో మండి పడ్డ డిఎం






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి-కామారెడ్డి రూట్లో కామారెడ్డి డిపో బస్సులు వేళలు పాటించడం లేదు, సమయానికి బస్సులు నడవడం లేదు, వస్తే ఒకేసారి బస్సులు వస్తాయన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో గురువారం సాయంత్రం కామారెడ్డి టిఆర్టిసి డిపో మేనేజర్ అనురాధ కామారెడ్డి-ఎల్లారెడ్డి రూట్లో తనిఖీకి వచ్చారు. అదేసమయంలో రెండు బస్సులు ఒకదాని వెనుక ఒకటి వస్తుండటం చూసి బస్సులను ఆపి సిబ్బందిపై అగ్రహిస్తూ. ఇంకోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవన్నారు.

## వెల్లు వెతుతున్న గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానాలు : డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్

నీలగిరి వార్త:



ఏడో తారీఖున మొదలవుతున్న వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల కమిటీలు రెండు రాష్ట్రాలలోని ఉత్సవ కమిటీలు ప్రముఖ గోసేవకులు, బిజెపి సీనియర్ నాయకులు, ఆధ్యాత్మిక తత్పరులు చికోటి ప్రవీణ్ కుమార్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా గాజువాక గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే 89 అడుగుల శ్రీ మహా ఉచ్ఛిష్ట గణపతి ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు కావాలని. చికోటి ప్రవీణ్ కు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఇంకా పలు ఉత్సవాల కమిటీ నుంచి ఆహ్వానాలు డాక్టర్ చికోటి ప్రవీణ్ కుమార్‌కు వెళ్ళు వెతుతున్నాయి.

## మట్టి గణపతిని పూజించండి - పర్యావరణాన్ని కాపాడండి



- టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .

మట్టి గణపతి నీ పూజించండి పర్యావరణాన్ని రక్షించాలి అని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.గురువారం ఎల్బినగర్‌లోని వాసవి శ్రీ నిలయం గ్రేటర్ కమ్యూనిటీ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ భావన శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం లో ఆయన పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం చింతల రజినీకాంత్ గుప్త ఐవిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సౌజన్యంతో జరిగింది.భరత్ కుమార్,లోకేష్ గుప్త కిరణ్ అభి షేక్ భరత్ కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.